వివా దాలకు చెక్ పెట్టేందుకు నక్ష సర్వే..

● పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి ● జడ్చర్లలో లాంఛనంగా నక్ష పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 18: పట్టణాల్లో రెవెన్యూ రికార్డును ఆధునీకరించి పక్కాగా నిర్వహించేందుకు ఇండ్లు, స్థలాల వివా దాలకు చెక్ పెట్టేందుకు నక్ష సర్వే కార్యక్రమం ఉప యోగకరంగా ఉంటుందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జడ్చర్లలోని డాక్టర్ బీ.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బెస్ట్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్(నక్ష) కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా నక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రాష్ట్ర రెవెన్యూ, పురపాలక శాఖ ద్వారా ఈ నక్ష సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రెండు లక్షల జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టు కింద నక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాల మూరు జిల్లాలో జడ్చర్ల, కొడంగల్ పట్టణాలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఏడాది పాటు పైలట్ ప్రాజెక్టును అమలు చేసి వచ్చే ఫలితాల ఆధారంగా మార్పులు, చేర్పులు చేయనున్నట్లు వెల్లడించారు. దశల వారీగా మిగతా పట్టణాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. నక్ష సర్వేలో భాగంగా మున్సిపాలి టీలోని ప్రతి ఇంటిని, ఖాళీస్థలాలు, నీటి వనరులను ఏరియల్ సర్వే, క్షేత్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రకాల త్రీడీ కెమెరాలతో మ్యాపింగ్ చేసి సర్వే రిపోర్టును నక్ష వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. విస్తరిస్తున్న పట్ట ణాల్లో గృహ నిర్మాణాలు, రవాణా, మౌలిక వసతులు, భూ రికార్డుల ఆధునీకరణ, విప త్తుల నిర్వహణతోపాటు పట్టణ ప్రణా ళికల రూపకల్పనకు నక్ష ఉప యోగకరంగా ఉంటుందన్నారు. ప్రజలందరూ నక్ష సర్వేలో పాల్గొని సహకరించాలని కలెక్టర్ కోరారు. అంతకు ముందు అదనపు కలెక్టర్లు మోహన్‌రావు, శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ.. పట్టణాల్లో ఆస్తుల గొడవల పరి ష్కారానికి నక్ష ఉపయోగప డుతుందన్నారు. ఇంటి యజమానితో సమగ్ర వివరాలతో సర్వే పూర్తి చేసి కార్డులను అందించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల తోపాటు మున్సిపాలిటీల ఆదాయం పెంచుకోవడానికి ఉపయోగప డుతుందన్నారు. అనంతరం డిజిటల్ స్క్రీన్ ద్వారా నక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అంతకు ముందు మధ్యప్రదేశ్‌లోని రైసెన్ పట్టణంలో కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ పాల్గొన్న నక్ష ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్‌స్క్రీన్‌లో వీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, వైస్ చైర్‌పర్సన్ సారిక, డీటీసీపీ అదనపు డైరెక్టర్ రమేశ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్‌రావు, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, తాసీల్దార్ నర్సింగ్‌రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



నక్ష సర్వేకు డ్రోన్‌ను ప్రారంభించిన కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ జిల్లా వివరాలు నివేదిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి, అధికారులు

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 18: మహ బూబ్‌నగర్ జిల్లాలో విద్యుత్ సర ఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణా ళికలతో ముందుకు సాగుతున్నామని కలెక్టర్ విజ యేందిర బోయిరాష్ట్ర అధికారులకు నివేదించారు. మంగ ళవారం రాత్రి హైదరా బాద్‌లోని సచివాలయం నుంచి సీఎస్ శాంతికుమారి వేసవిలో తాగునీటి సరఫరా, గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగం తో పాటు రైతు భరోసా, రేషన్‌కార్డుల దరఖాస్తుల పరి శీలన తదితర అంశాలపై కలెక్టర్లతో వీసీ నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ ప్రణా ళికను కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రట రీకి నివేదించారు. విద్యుత్ సరఫరా డిమాండ్‌పై ఎస్‌పీడీసీఎల్ అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోజుకు సరాసరి విని యోగం 7.98 ఎంయూలు ఉందన్నారు. జిల్లాలో క్రిటికల్ ఓవర్ లోడెడ్ సబ్‌స్టేషన్ ఒకటి, 13 కేవీ ఫీడర్లు నాలుగు, 11కేవీ ఫీడర్లు రెండు, పవర్ ట్రాన్స్ ఫార్మర్స్ ఆరు పనులు పురోగ తిలో ఉన్నాయని తెలిపారు. నెలా ఖరులోగా పూర్తి చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్ పనులు 25 మార్చి నాటికి పూర్తి చేయనున్నట్లు నివేదించారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఈ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని 94407689 23, 9491061101 మొబైల్ నెంబర్ల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సేవలకు 4 విద్యుత్ వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమా వేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్ర తాప్, మోహన్‌రావు, విద్యుత్ ఎస్‌ఈ పీవీ.రమేశ్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్త కూడదు

● నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

సీఎం సభా ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయ ణపేట టౌన్, ఫిబ్రవరి 18 : వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాగునీరు స్వచ్ఛభారత్, ఉపాధిహామీ కూలీలు యాక్షన్ ప్లాన్ 2025, జలశక్తి అభియాన్ వనమహోత్సవ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కల్పించి వేసవిలో కూలీలకు అండగా నిలవాలన్నారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేకశ్రద్ధ చూపించి నర్స రీ ఏర్పాట్లపై చర్యలు తీసు కోవాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగాలని, ప్రతి గ్రామంలో క్లోరినేషన్ చేయాలన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లీకేజీలుంటే మరమ్మతులు చేయాలన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బ ందీ ఏర్పాట్లు

ఈనెల 21న జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు సీఎం రేవం త్‌రెడ్డి వస్తున్నారని, సీఎం పర్యటనకు పకడ్బం దీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెడికల్ కళాశాల భవనంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్, మెడికల్ కళాశాలలో వంద పడకల ఎంసీహెచ్ విభాగాన్ని ప్రారంభిస్తారని, జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం పబ్లిక్ మీటింగ్ ఉంటుందన్నారు. సీఎం పర్యటనలో భాగంగా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు సింగారం చౌరస్తాలో ఉన్న నూతన పెట్రోల్ బంక్, జిల్లా మహిళా సమాఖ్య భవనం నిర్మాణ స్థలం, హెలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఆయా సమావేశాలలో ఆర్డీవో రాంచందర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకి షన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ శివారెడ్డి, ఆర్టీవో మేఘా గాంధీ, డీఎస్పీ లింగయ్య, డీపీవో కృష్ణ, మిషన్ భగీరథ ఈఈ వెంక టరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా పాలమూరు

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

బీఈడీ కళాశాలలో మరుగు దొడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18: మహబూ బ్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగ ళవారం జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాలేజీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పాలమూరులోని కళాశాలలు, పాఠశాలలను ఆధునీకరిం చకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ, సహకారాలు అందించాలన్నారు. మహబూ బ్‌నగర్ విద్యాని ధికి చేయూత అందించాలని కోరారు.

సైంటిస్టులు కావాలి

పాలమూరు విద్యార్థులు సైంటిస్టులు కావాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌కు ముఖ్యఅ తిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన కొత్త ఆవిష్కరణలు ఆకట్టుకుంటున్నాయన్నారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్‌ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మహబూ బ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 128 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. వీటి విలువ రూ.48లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోవిందరా జులు, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిం హరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్ సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్య, రాజుగౌడ్, మోయిజ్, ప్రవీణ్‌కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానిధికి ఒకరోజు వేతనం

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 18: మహబూ బ్‌నగర్ విద్యాని ధి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మొత్తం 26మంది ఒకరోజు వేతనం విరాళం ప్రక టించారు. మంగళవారం ఇందుకు సంబంధించిన చెక్కు రూ.57,047లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతా ప్‌కు కలెక్టరేట్‌లో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా బాయ్స్‌కాలేజ్ బోధన, బోధనేతర సిబ్బందిని అదనపు కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవం తాచారి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌ను ఎడారిగా చేసి కొడంగల్‌ను గోదారి చేస్తారా?

● సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించిన బీఆర్‌ఎస్ మక్తల్ నాయకులు

మక్తల్, ఫిబ్రవరి 18: మక్తల్ నియోజకవర్గాన్ని ఎడారిగా మార్చి కొడంగల్ ప్రాంతాన్ని గోదారిగా చేసేందుకు సీఎం రేవం త్‌రెడ్డి పన్నాగం పన్ని నియోజకవర్గం నుంచి నీటిని తరలించేందుకు పోలీస్ పహారా మధ్య సర్వే పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని బీఆర్‌ఎస్ మక్తల్ మండలా ధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ప్రశ్నించారు. మంగ ళవారం మక్తల్ పట్ట ణాధ్యక్షుడు చిన్నహనుమంతు అధ్య క్షతన మాజీ ఎమ్మెల్యే చిట్టెం నివాసంలో విలేకరులతో మాట్లా డారు. పేట–కొడంగల్ ఎత్తి పోతల పథకం నిర్మాణానికి భూసేకరణ చేప ట్టేందుకు చేస్తున్న సర్వేను రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే, ప్రభుత్వం పోలీస్ అధికారుల సహాయంతో సర్వే చేసి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఘటన కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. మక్తల్ నియోజకవర్గంలో బీడు భూముల సాగుకు అప్పటి మక్తల్ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి భీమా ప్రాజెక్టు సాధనలో భాగంగా సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను సాధించారని పేర్కొన్నారు. 1.31టీఎంసీల సామర్థ్య మున్న రిజర్వాయర్ నుంచి సీఎం రేవం త్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గానికి 7టీఎంసీల నీటిని ఏ విధంగా తీసు కెళ్తారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తన ఒక్క నియోజకవర్గం గోదారిగా మారాలని, మక్తల్ నియోజకవర్గాన్ని ఎడారిగా మార్చేందుకు రేవం త్‌రెడ్డి ప్రయ త్నాలు చేస్తున్నారని ఆరో పించారు. ప్రాజెక్టుల రూపకల్పనకు పెట్టింది పేరుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. అందరి రైతుల సమ్మతితోనే భూమిని తీసుకొని రిజర్వాయర్ నిర్మించాలని, పైపులైన్ కాకుండా ఓపెన్ కెనాల్‌తో ప్రాజెక్టును నిర్మిస్తే సహకరిస్తామన్నారు. పైపులైన్ ద్వారా నీళ్లను తరలించేందుకు చర్యలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లో నైా అడ్డు కోవడానికి బీఆర్‌ఎస్ వెనకాడ బోదని హెచ్చరించారు. పేట–కొడంగల్ ఎత్తి పోతల నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు మూడింతల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, భారత రాష్ట్ర సమితి నాయకులు రామకృష్ణారెడ్డి, అన్వర్ హుస్సేన్, సుదర్శన్‌గౌడ్, అశోక్‌రెడ్డి, విష్ణురెడ్డి, జుట్లసాగర్, అశోక్ గౌడ్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వలసదారులకు జీవనోపాధి కల్పించాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 18 : జిల్లాలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి తిరిగొచ్చిన వారికి జీవ నోపాధి కల్పించాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ సూచించారు. మంగ ళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎఫ్ఏవో(ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్), ఐవోఎం(ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్) ప్రతిని ధులు, పశు, మహిళా శిశు సంక్షేమశాఖ, కార్మిక, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. వలసల తగ్గింపు, బాధిత వలసదారులకు మద్దతు అందించేందుకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాల్లో మైగ్రేషన్ మల్టీ పార్ట్‌నర్ ట్రస్ట్ ఫండ్(ఎంఎంపీటీఎఫ్) సహాయంతో చేపట్టబోయే కార్యక్రమాలపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు కింద జిల్లాలోని కోస్గి మండలంలోని చంద్రవంచ, ముశ్రిఫా, గుండుమాల్ మండలంలోని ముదిరెడ్డిపల్లి, అప్పాయిపల్లి గ్రామాలు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎఫ్ఏవో, ఐవోఎమ్ సంస్థలు నిర్వహించిన ప్రాథమిక సర్వేలో ఆయా గ్రామాల్లో అధికసం ఖ్యలో వలస దారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. మహి ళపై ఆధార పడిన కుటుం బాలను ప్రోత్స హించేందుకు, వలసదారులకు జీవనోపాధిగా మేకల యూనిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసర మైన అన్ని పరిపాలన సహా యాన్ని అంద జేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమా వేశంలో ఎఫ్ఏవో నుంచి శాలిని, ఐవోఎం నుంచి అమిత్, ఏడీవో జాన్‌సు ధాకర్, డీడబ్ల్యూవో జయ తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో కల్తీ చేస్తే క్రిమినల్ కేసులు

● అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్
● హోటళ్లను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు

మహబూ బ్‌నగర్, ఫిబ్రవరి 18: ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ హోటళ్లలో కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసే వంటకాల్లో కల్తీ నిర్ధారణ అయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, హోటల్స్, టీ పాయింట్, సూపర్ మార్కెట్‌లను కల్తీ నియంత్రణ అధికారులు తనిఖీ చేశారు. తని ఖీల్లో వినియో గించే టీ పౌడర్స్, పప్పులు, నూనెలు ప్రమా ణాలకు లోబడి ఉన్నాయా లేవో పరిశీలించారు. శుభ్రత పాటించని పలు సముదా యాలకు నోటీసులిచ్చారు. అలాగే సేకరించిన నమూనాలను రాష్ట్ర ఫుడ్ ల్యాబ రేటరీకి పంపిస్తామన్నారు. తని ఖీలో జిల్లా ఆహార కల్తీ నియంత్రణ అధికారి మనో జ్‌కుమార్, సిబ్బంది శ్రీలత, కరుణాకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలకు రక్షణ కల్పించాలి

● ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 18 : భరోసా సెంటర్ సభ్యులు అమ్మాయిలకు అండగా ఉంటూ నిరంతరం రక్షణ కల్పించాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్‌లు తెలిపారు. పట్టణంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేసి ఏడాది కాలం పూర్త యిన సందర్భంగా మంగళవారం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథులుగా కలెక్టర్, ఎస్పీ హాజరై మాట్లా డారు. ఈ ఏడాది కాలంలో భరోసా సెంటర్‌లో మొత్తం 71 కేసులు నమోదు అయ్యాయని, ఇందులో పోక్సో గ్రేవ్ 51, నాన్ గ్రేవ్ 9, రేప్‌కేసులు 11 నమోదు చేసి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు బాధితులకు నైపుణ్యాలు నేర్పించి సమాజంలో వారు ఉన్నతంగా జీవించేలాందుకు దోహదం చేసేలా చూడాలన్నారు. భరోసా కేంద్రాలు బాధిత మహి ళలు, బాలికలకు సమగ్ర మైన సహా యాన్ని అందిం చడానికి, పోలీస్ స్టేషన్‌లు, దవాఖానకు దూరంగా సుర క్షిత వాతావరణంలో చేయూత అందించడానికి ఉపయోగపడతాయన్నారు. హింస, లైంగిక వేధిం పులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల అటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివ శంకర్, రాంలాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, భరోసా సెంటర్ ఇంచార్జి ఎస్సై సునీత, కో ఆర్డి నేటర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

రైతులు చట్టాలపై అవగాహన కల్పిం చుకోవాలి

● జడ్చర్ల అడిషనల్ కోర్టు జడ్జి మహ్మద్ ముదాసిర్

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 18: చట్టాలపై రైతులందరూ తప్పనిసరిగా అవగాహన కల్పించుకోవాలని జడ్చర్ల అడిషనల్ కోర్టు జడ్జి ముదాసిర్ అన్నారు. జడ్చర్ల మండలం చర్లపల్లిలో మంగళవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి పాల్గొని చట్టాలనుద్దేశించి మాట్లా డారు. వ్యవసాయ పంటల కోసం విత్తనాలు కొనే ముందు రైతులు పలు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. అలాగే విత్తనాల కొనుగోలుకు సంబంధించిన రసీదులను తీసు కోవాలని సూచించారు. నకిలీ విత్తనాలతో పంట నష్టం వాటిల్లితే కొను గోలు రసీదులు ఉంటే నష్టపరిహారం కోరే అవకాశం ఉంటుందన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు వస్తే న్యాయసేవ సంస్థను సంప్రదిస్తే ఉచితంగా న్యాయసాయం పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రైతుల ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలను వివరించారు. అంతకు ముందు బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు జంగయ్య, న్యాయవాదులు పురు షోత్తం, ప్రశాంత్, రాములు, రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివా స్‌యాదవ్, పోలీసు, కోర్టు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి ముదాసిర్

పీయూ బోధనేతర సిబ్బ ంది కుటుంబాలకు చేయూత

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 18: పాల మూరు యూనివర్సిటీ బోధనేతర ఉద్యో గులుగా పనిచేస్తూ అనారోగ్య కారణాలరీత్యా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు వీసీ శ్రీనివాస్ ఆర్థిక చేయూతను అందించారు. మంగళవారం వీసీ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ శేఖర్ సతీమణి సుకన్యకు రూ.3.50ల క్షలు, దశా ధి భర్త సుభా శౌ రీకు రూ.3.50ల క్షలను బాండ్ల రూపంలో అందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, అకాడమిక్ ఆడిట్‌సెల్ డైరెక్టర్ చంద్రకిరణ్, పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, సూపరిం టెండెంట్ రవీందర్, బోధనేతర ఉద్యో గుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌జీ, ఉపాధ్యక్షుడు పర్వ తాలు, కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ కోటాకే బీసీ జనాభా తగ్గించారు

● బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యారావు

మహబూ బ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 18: ఈడ బ్ల్యూఎస్ కోటాను కాపాడుకు నేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను నిర్వహించి బీసీలను తగ్గించారని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యారావు ఆరో పించారు. మంగ ళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాలు, మేధా వులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. బీసీ కులగ ణన రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, గతంలోలాగా అసంపూర్తిగా నిర్వహిస్తే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. సమగ్ర కులగణన పేరుతో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అగ్రకులాలు పెరిగి బీసీలు తగ్గడంలో ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం బీసీ సమా జానికి చెప్పకపోవడం ఆచర్యానికి గురిచేస్తుందన్నారు. బీహార్‌లో కులగణన చేపడితే 26సార్లు అక్కడి సీఎం అందరితో సమీక్ష సమా వేశాలు నిర్వహించారని.. తెలంగా ణలో సర్వే నిర్వహించిన ఒక్కరోజు అధికారులతో సమా వేశాలు నిర్వహిం చక పోటం సీఎం రేవం త్‌రెడ్డికి బీసీలపై ఎంత వ్యతిరేకతతో ఉందో అర్థమా తుందన్నారు. ఉదాహరణకు ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాకు చెందిన ఏపీ జితేందర్‌రెడ్డి ఓన్యాయం జరిగితే మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మరో అన్యాయం జరు గుతుందన్నారు. అనంతరం శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ.. బతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన బీసీ బిడ్డలకు సమాచారం అందించి రీసర్వేను పూర్తి చేయాలన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా నిర్వహిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఓటు మనమే వేసుకుందాం.. అనే నినాదంతో ముందుకెళ్లి ఎన్నికల్లో పోటీచేసి అత్య ధిక స్థానాలు గెలిచి ప్రభుత్వానికి మన సత్తా చూపిద్దామన్నారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ నాయకుడు బాబుగౌడ్, చంద్రశేఖర్, వనపర్తి కన్వీనర్ సతీశ్ యాదవ్, శ్రీనివాసులు, పాండురంగం యాదవ్, జిల్లా నాయకులు లక్ష్మీకాంత్, సత్యం, వెంకటరమణ, శ్రీనివా స్‌గౌడ్, సత్యనారాయణ సాగర్, దుర్గేశ్, దేవరకద్ర కన్వీనర్ శేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యారావు

నేడు జాబ్‌మేళా

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18: మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 19న బుధవారం జాబ్‌మేళా నిర్వ హించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరి ధిలోని కొంగరకలాన్ ఐఈ ఎంఎన్‌సీ కంపెనీలో అసెంబ్లీ ఆపరేటర్స్ మొత్తం 500వరకు మహిళా పోస్టుల ఖాళీల భర్తీకి 18–33 సంవత్సరాల వయసు గల పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ పాస్, ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. అర్హులైనవారు విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీల తో పాటు ఆధార్‌కార్డు, బ్యాంకు వివరాలు, 2 ఫొటోలతో ఉదయం 10గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

దేవరకద్ర, ఫిబ్రవరి 18: ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకు నేందుకే సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్రకు చెందిన వంశీకుమార్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూ రైన ఎల్‌వోసీని అందజేశారు.

సోదరభావంతో నిర్వహించుకోవాలి

● శాంతిసమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 18: కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో కలసిమెలసి పండుగలను జరుపుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం సాయంత్రం జడ్చర్ల పోలీస్‌స్టే షన్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమా వేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. పండుగలను భక్తిశ్రద్ధలతో జర పుకోవాలని, ఈ క్రమంలో చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పెద్దలు జోక్యం చేసుకొని సమస్యలు పెద్దవికాకుండా సామరస్యంగా పరిష్కరిం చుకోవాలన్నారు. అన్ని మతాలవారు ఒకరినొకరూ గౌరవించుకున్నప్పుడే సమాజం బాగుంటుందన్నారు. అవాంచ నీయ ఘటనలకు పాల్పడే వారిపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. అల్లర్లు, వివాదాలు సృష్టించేవారి పట్ల పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ కమలాకర్, రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యాంటిబయోటిక్స్‌పై అవగాహన

జడ్చర్ల, ఫిబ్రవరి 18: జడ్చర్లలోని డాక్టర్.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మంగ ళవారం సూక్ష్మజీవశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో వ్యాధికారక సూక్ష్మజీవుల నిర్మూలనలో వాడే యాంటిబ యోటిక్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా వచ్చిన సెయింట్ పాయస్ కళాశాల సహాయ ఆచార్యురాలు డాక్టర్.సుస్మిత మాట్లాడుతూ.. యాంటిమైక్రోబయోల్ రెసి స్టెంట్ వల్ల డబ్ల్యూహెచ్‌వో ప్రకారం ప్రతి సంవత్సరం 4.95మిలియన్ల మర ణాలు సంభవిస్తున్నాయని, ఈ పరిస్థితి సంభవించడానికి కారణం డాక్టర్లు సూచించిన విధంగా యాంటిబ యోటిక్స్‌ని విని యోగి ంచకో పోవడం, అతిగా వినియోగించడమని తెలిపారు. జలుబులాంటి వైరస్‌తో కలిగే వ్యా ధులకు యాంటిబ యోటిక్స్‌ని వాడకూడదని, డాక్టర్ల సలహా మేరకు వినియో గించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుకన్య, వైస్‌ప్రిన్సిపాల్ నర్మదా, అకాడమిక్ కోఆర్డి నేటర్ శ్రీనివాస్ ఉన్నారు.

విలువ పెంచుకునే స్థాయికి ఎదగాలి

నారాయణపేట, ఫిబ్రవరి 18 : సమాజంలో విలువ ఉన్నవారికే గౌరవం ఉందని, ప్రతిఒక్కరూ విలువ పెంచుకునే స్థాయికి ఎదగాలని ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పట్ట ణంలోని ఓ ఫంక్షన్ హాల్లో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కాంపిటేటివ్ స్పిరిట్, గోల్ సెట్టింగ్, సక్సెస్ టిప్స్, టైం మేనేజ్మెంట్, కేంద్ర, రాష్ట్ర రక్షణ శాఖ ఉద్యోగాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అనంతరం వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కేరీర్ గైడెన్స్‌పై కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు, టూరిజం శాఖ డైరెక్టర్ కాట్రగడ్డ విజయ్‌కుమార్, లయన్స్ క్లబ్ నారాయణపేట అధ్య క్షులు రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

బాలానగర్, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలో నివాసం ఉండే రెడ్యా అదృశ్య మైనట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. స్థానిక వెంక టేశ్వరకాలనీలో నివాస ముంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న రెడ్యా ఈనెల 13న రోజూ మాదిరిగానే డ్రైవింగ్ పని మీద వెళ్లాడు. వారం అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో మంగళవారం ఆయన భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MOHAMMED MUKTHAR S/o MOHAMMED ABDUL SATTAR, Passport No: N 7985480.R/o: 4-2-98/1, Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED MUQTAR.
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED MUQTAR QUADRI S/o MOHAMMED ABDUL SATTAR, R/o:4-2-98/1, Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED MUQTAR.
NT-MBNR

CHANGE OF NAME
★ I, RAFEEQ SULTANA W/o MOHAMMED ABDUL HALEEM, R/o:1-8-159/2, T.D.Gutta, Fire Station, Mahabub Nagar - 509001, Changed my name as RAFEEQ UNNISA BEGUM.
NT-MBNR

CHANGE OF NAME
★ I, KHAJA ATHARUDDIN S/o MOHAMMAD KHAJA TAHER NIZAMUDDIN, R/o:1-53/2, Bijinapally Mandal, Nagarkurnool - 509203, Changed my name as MOHAMMAD KHAJA ATHARUDDIN.
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED SHOAIB RASHEED NATHANI S/o ABDUL RASHEED NATHANI, R/o: 1-6-61/C/11, Back Side Of Collector Office, Subash Nagar, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED SHOAIB ABDUL RASHEED NATHANI.
NT-MBNR

కావలెను
★ మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సంప్రదించండి: 8686166354, 7842520780.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748